# India-France Foreign Office Consultations

February 06, 2023

---

# భారత్-ఫ్రాన్స్ విదేశాంగ కార్యాలయాల మధ్య చర్చలు

ఫిబ్రవరి 06, 2023

1. విదేశాంగ కార్యదర్శి శ్రీ వినయ్ మోహన్ క్వాత్రా 2023 ఫిబ్రవరి 05-07 మధ్య ఫ్రాన్స్‌లో అధికారికంగా పర్యటిస్తున్నారు. న్యూఢిల్లీలో 2023 జనవరి 05న జాతీయ భద్రతా సలహాదారు శ్రీ అజిత్ దోవల్ మరియు ఫ్రాన్స్ అధ్యక్షుడికి దౌత్య సలహాదారు శ్రీ ఎమాన్యుయెల్ బోనె మధ్య 36వ వ్యూహాత్మక సమావేశం జరిగిన నేపథ్యంలో ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

2. ఫ్రాన్స్‌కి చెందిన యూరప్ మరియు విదేశీ వ్యవహారాల శాఖ సెక్రటరీ-జనరల్ గౌరవనీయ Ms.యాన్-మేరీ డెస్కోటిస్‌తో కలిసి విదేశాంగ కార్యాలయాల మధ్య చర్చలకు (ఎఫ్‌వోసీ) విదేశాంగ కార్యదర్శి నేడు కో-చెయిర్‌గా వ్యవహరించారు. ఇరు దేశాల మధ్య సంస్థాగత చర్చలకు సంబంధించిన వివిధ యంత్రాంగాలు, పౌర అణు రంగం, ఐక్య రాజ్య సమితి భద్రతా మండలిలో భారత్ పదవీకాలం ముగిసిన నేపథ్యంలో సహకార సంబంధ అంశాలు, ప్రజల మధ్య సంబంధాలు, సాంస్కృతిక సంబంధాలు సహా ద్వైపాక్షిక సహకారానికి సంబంధించిన కీలక అంశాల్లో పురోగతిని ఇరు పక్షాలు సమీక్షించాయి. వాతావరణం, నూతన ఇంధనాలకు మళ్లడం, ఆరోగ్యం, మరియు త్రైపాక్షిక సహకారం సహా పలు అంతర్జాతీయ మరియు ప్రాంతీయ అంశాలపై వారు చర్చించారు. జీ20కి భారత్ అధ్యక్షత వహిస్తుండటం, ఉక్రెయిన్‌లో ఉద్రిక్తతలు, ఆఫ్ఘనిస్తాన్‌లో భద్రత పరిస్థితులు తదితర సమకాలీన అంశాలపై ఇరు పక్షాలు తమ అభిప్రాయాలను పంచుకున్నాయి.

3. భారత్-ఫ్రాన్స్-యూఏఇ త్రైపాక్షిక చర్చలకు సంబంధించి ప్రధాన అంశాల సమావేశంలో కూడా విదేశాంగ కార్యదర్శి పాల్గొన్నారు.

4. ఎఫ్‌వోసీ మరియు భారత్-ఫ్రాన్స్-యూఏఈ త్రైపాక్షిక సమావేశంలో సెక్రటరీ జనరల్ డెస్కోటిస్‌తో జరిపిన చర్చల గురించి వివరించేందుకు ఫ్రాన్స్ మంత్రి (యూరప్ మరియు విదేశీ వ్యవహారాల శాఖ) గౌరవనీయ Ms. క్యాథరిన్ కొలోనాతో కూడా విదేశాంగ కార్యదర్శి సమావేశమయ్యారు. అలాగే అధ్యక్షుడికి దౌత్య సలహాదారు శ్రీ ఎమాన్యుయెల్ బోనె; ఫ్రాన్స్ ట్రెజరీ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎమాన్యుయెల్ మౌలిన్;

ఫ్రాన్స్ సాయుధ బలగాల శాఖలోని అంతర్జాతీయ సంబంధాలు మరియు వ్యూహ విభాగం డైరెక్టర్ జనరల్ గౌరవనీయ Ms.అలైస్ రుఫో సహా ఫ్రాన్స్‌కి చెందిన పలువురు ప్రముఖులు మరియు ఉన్నతాధికారులతో కూడా ఆయన భేటీ అయ్యారు.

**ప్యారిస్**
**ఫిబ్రవరి 06, 2023**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.